रेलवे भर्ती बोर्ड | RAILWAY RECRUITMENT BOARD
सीईएन ०१/२०२६ सहायक लोको पायलट (एएलपी) के पद पर भर्ती
CEN 01/2026 Recruitment of Assistant Loco Pilot (ALP)

Test Date	04/11/2026
Test Time	4:00 PM - 5:00 PM
Subject	RRB ALP 2026 CBT 1

*** Note**
Correct Answer will carry 1 mark per Question.
Incorrect Answer will carry 1/3 Negative mark per Question.

1. Options shown in green color with a tick icon are correct.
2. Chosen option on the right of the question indicates the option selected by the candidate.

Section : **RRB ALP**

Q.1 **A, B, C, I, J, K మరియు L అనే ఏడుగురు వ్యక్తులు ఒక వరుసలో ఉత్తరాభిముఖంగా కూర్చున్నారు.**
B మరియు A ల మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. I కు కుడివైపున L మాత్రమే కూర్చున్నాడు. A మరియు I మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చున్నాడు. K అనువ్యక్తి J కు కుడివైపున ఏదో ఒక స్థానంలో, కానీ C కు ఎడమవైపున ఏదో ఒక స్థానంలో కూర్చున్నాడు.
C మరియు J మధ్య ఎంతమంది వ్యక్తులు కూర్చున్నారు?

Ans
✗ A. నలుగురు
✗ B. ముగ్గురు
✗ C. ఒకరు
✓ D. ఇద్దరు

Q.2 **ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'NSCG' అనేది '86'గా మరియు 'WEOP' అనేది '118'గా కోడ్ చేయబడ్డాయి. ఆ కోడ్ భాషలో 'QAYL' కి కోడ్ ఏమిటి?**

Ans
✗ A. 113
✓ B. 110
✗ C. 120
✗ D. 116

Q.3 **క్రింది వాటిలో, ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తిచేసి ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయు అక్షర-సంఖ్య సమూహం ఏది?**
CGH 6, ZLE 19, WQB 32, TVY 45, ?

Ans
✗ A. RBV 56
✓ B. QAV 58
✗ C. PCU 56
✗ D. QBU 58

Q.4 **ఒక కుళాయి ఒక ట్యాంకుని 9 గంటల్లో నింపుతుంది. మరొక కుళాయి 18 గంటల్లో పూర్తి ట్యాంకుని ఖాళీ చేస్తుంది. ప్రారంభంలో ట్యాంక్ ఖాళీగా ఉండి, రెండు కుళాయిలు కలిసి తెరిచి ఉంటే, సగం ట్యాంకుని నింపడానికి ఎంత సమయం (గంటలలో) పడుతుంది?**

Ans
✗ A. 10
✓ B. 9
✗ C. 18
✗ D. 19

Q.5 ఒక డిజిటల్ పోలింగ్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, ఒక మునిసిపల్ ఎన్నికలో, అభ్యర్థి X మొత్తం చెల్లుబాటు అయ్యే ఓట్లలో 65% ఓట్లను పొందగా, అభ్యర్థి Y, 35% ఓట్లను పొందారు. 13,000 చెల్లుబాటు అయ్యే ఓట్లు వేసినట్లయితే, అభ్యర్థి X, అభ్యర్థి Y కంటే ఎన్ని ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నారు?

Ans

- ✔ A. 3900
- ✘ B. 3500
- ✘ C. 2600
- ✘ D. 4200

Q.6 ఒకవేళ ఒక దుకాణదారుడు 20% తగ్గింపు తర్వాత అమ్మకపు ధరను ₹600 నుండి ₹750 లకు పెంచాలనుకుంటే, ప్రకటిత ధరను ఎంత శాతం పెంచాలి?

Ans

- ✔ A. 25%
- ✘ B. 15%
- ✘ C. 20%
- ✘ D. 12.5%

Q.7 ఒక మొత్తాన్ని A, B మరియు C లకు 4:5:6 నిష్పత్తిలో పంచబడింది. ఒకవేళ C కి ₹2,400 వచ్చినచో, B కి వచ్చే మొత్తం ఎంత?

Ans

- ✘ A. ₹2,200
- ✘ B. ₹1,800
- ✘ C. ₹1,600
- ✔ D. ₹2,000

Q.8 జానీ మరియు బిల్లీల ప్రస్తుత వయస్సుల మొత్తం 65 సంవత్సరాలు కలవు. నాలుగు సంవత్సరాల క్రితం, బిల్లీ వయస్సు అప్పటి జానీ వయస్సులో సగం ఉండేది. అయిన ప్రస్తుతం జానీ వయస్సు ఎంత (సంవత్సరాలలో)?

Ans

- ✘ A. 49
- ✔ B. 42
- ✘ C. 41
- ✘ D. 50

Q.9 రఘు A అనే బిందువు నుండి బయలుదేరి ఉత్తరం వైపు 7 km ప్రయాణిస్తాడు. ఆ తర్వాత అతను కుడివైపు తిరిగి 5 km ప్రయాణించి ఆపై ఎడమవైపు తిరిగి 9 km ప్రయాణిస్తాడు, మరియు మళ్ళీ కుడివైపు తిరిగి 8 km ప్రయాణించి చివరిగా కుడివైపు తిరిగి 16 km ప్రయాణించి B అనే బిందువు వద్ద ఆగుతాడు. అతను మళ్ళీ A బిందువును చేరుకోవడానికి ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో ప్రయాణించాలి? (పేర్కొనకపోతే తప్ప అన్ని మలుపులు 90-డిగ్రీల మలుపులే)

Ans

- ✘ A. దక్షిణం వైపు 12 km
- ✔ B. పశ్చిమం వైపు 13 km
- ✘ C. తూర్పు వైపు 14 km
- ✘ D. ఉత్తరం వైపు 11 km

Q.10 క్రింది అక్షర శ్రేణిని పరిశీలించి, ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.
(ఎడమ) **P K O C N E Z U L B N U C Z M T U Y B E E S** (కుడి)
వీటిల్లో ప్రతి దానికి ముందు తక్షణమే ఒక హల్లు మరియు తర్వాత తక్షణమే ఒక అచ్చు ఉన్నటువంటి హల్లులు ఎన్ని ఉన్నాయి?

Ans

- ✔ A. 5
- ✘ B. 7
- ✘ C. 4
- ✘ D. 6

blackbook

Q.11 ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, ఒక నిర్దిష్ట మార్గంలో **FAME** అనేది **NIUM**కి సంబంధించినది. అదే విధంగా, **LGSK** అనేది **TOAS**కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి ఇవ్వబడిన ఎంపికలలో దేనికి **JEQI** సంబంధించినది?

Ans
- ✗ A. RQWE
- ✓ B. RMYQ
- ✗ C. RMYU
- ✗ D. REQS

Q.12 సోమవారంతో మొదలై అదే వారంలో ఆదివారంతో ముగిసే ఒకే వారంలోని వేర్వేరు రోజులలో **A, B, J, U, R, E** మరియు **S** లలో ప్రతి ఒక్కరికీ సెలవు ఉంటుంది.
J కి ముందు ఇద్దరు వ్యక్తులకు మాత్రమే సెలవు ఉంటుంది. **B** కి తరువాత ఒక వ్యక్తికి మాత్రమే సెలవు ఉంటుంది. **J** మరియు **R** మధ్య ముగ్గురు వ్యక్తులకు మాత్రమే సెలవులు ఉంటాయి. **A** మరియు **E** మధ్య ఒక వ్యక్తికి మాత్రమే సెలవు ఉంటుంది. **A** కి తక్షణ ముందు **U** కి సెలవు ఉంటుంది. క్రింది వారిలో ఎవరికి శుక్రవారం సెలవు ఉంది?

Ans
- ✗ A. E
- ✗ B. B
- ✓ C. S
- ✗ D. A

Q.13 ఒక స్థూపాకార స్తంభం వ్యాసం **84 cm** మరియు ఎత్తు **25 m** కలదు. ప్రతి m^2 కి ₹25 చొప్పున స్తంభం యొక్క వక్రతలానికి రంగు వేయడానికి అయ్యే ఖర్చును కనుగొనండి.
($\pi = \frac{22}{7}$ గా తీసుకోండి)

Ans
- ✗ A. ₹1,618
- ✗ B. ₹1,617
- ✗ C. ₹1,698
- ✓ D. ₹1,650

Q.14 ఒక పెట్టుబడిదారుడు ఒక పథకంలో ₹15,000 డిపాజిట్ చేస్తాడు. ఆ పథకం వడ్డీ సంవత్సరానికి ఒకసారి లెక్కించే పద్ధతిలో, మొదటి సంవత్సరానికి 7% చక్రవడ్డీని మరియు రెండవ సంవత్సరానికి 8% చక్రవడ్డీని అందిస్తుంది. 2 సంవత్సరాల చివరిలో అయ్యే మొత్తం ఎంత (₹ లలో)?

Ans
- ✗ A. 17,200
- ✓ B. 17,334
- ✗ C. 17,520
- ✗ D. 17,400

Q.15 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహ జతల్లో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉండి, తద్వారా ఒక సముదాయాన్ని ఏర్పరుస్తాయి. ఆ సముదాయానికి చెందనిది ఏది?
(గమనిక: భిన్నమైనది హల్లులు/అచ్చుల సంఖ్య లేదా అక్షరాల సమూహంలో వాటి స్థానం ఆధారంగా ఉండదు)

Ans
- ✗ A. WV–SR
- ✗ B. ML–IH
- ✗ C. KJ–GF
- ✓ D. AZ–VX

Q.16 ఒక దుకాణదారుడు 41 డజన్ల వస్తువులను ఒక్కో డజనుకు ₹600 చొప్పున కొనుగోలు చేస్తాడు. అతను ప్రతి వస్తువును ₹55 చొప్పున అమ్మినచో, అతని లాభ శాతం ఎంత?

Ans
- ✗ A. 13%
- ✗ B. 9%
- ✓ C. 10%
- ✗ D. 11%

Q.17 క్రింద ఇవ్వబడిన రెండు జతలు అనుసరించే అదే నమూనాను అనుసరించే జతను ఎంచుకోండి. రెండు జతలూ ఒకే నమూనాను అనుసరిస్తాయి.

HDH–JFJ
PLP–RNR

Ans
- ✗ A. UPS–VRV
- ✗ B. UQU–VSV
- ✓ C. UQU–WSW
- ✗ D. UPS–WSW

Q.18 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, నిర్దిష్ట పద్ధతిలో **YWAZ** అనేది **WUYX** తో ఒక సంబంధం కలిగి ఉన్న విధంగానే, **ECGF** అనేది **CAED** కి సంబంధించింది. అదే తర్కాన్ని అనుసరిస్తే, కింది వాటిలో **VTXW** అనేది దేనికి సంబంధించింది?

Ans
- ✓ A. TRVU
- ✗ B. TRUU
- ✗ C. TSUA
- ✗ D. TQUU

Q.19 ఒక నిర్దిష్ట తర్కం ప్రకారం 15 అనేది 48తో సంబంధం కలిగి ఉన్న విధంగానే, 21 అనేది 66తో సంబంధం కలిగి ఉంది. అదే తర్కాన్ని అనుసరిస్తే, 28 అనేది కింది వాటిలో దేనితో సంబంధం కలిగి ఉంటుంది?

(గమనిక: సంఖ్యలను విడివిడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై పరిక్రియలు చేయాలి. ఉదా. 13 కి కలపడం/13 నుంచి తీసివేయడం/13 తో గుణించడం వంటి పరిక్రియలను 13 పై చేయవచ్చు కానీ 13ని 1 మరియు 3గా విడగొట్టి, ఆపై 1 మరియు 3లపై గణిత పరిక్రియలు చేయడం అనుమతించబడదు.)

Ans
- ✗ A. 92
- ✗ B. 95
- ✓ C. 87
- ✗ D. 83

Q.20 ఈ ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఐదు, మూడంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.
(ఎడమ) 398 635 586 478 659(కుడి)
(ఉదాహరణ - 697 – మొదటి అంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
గమనిక - పరిక్రియలన్నీ ఎడమ నుండి కుడికి చేయాలి.
రెండవ అత్యధిక సంఖ్యలోని రెండవ అంకెను అత్యల్ప సంఖ్యలోని మూడవ అంకెకు కలిపితే ఫలితం ఏమిటి?

Ans
- ✓ A. 11
- ✗ B. 13
- ✗ C. 8
- ✗ D. 10

Q.21 ఈ ప్రశ్న క్రింది పదాలపై ఆధారపడి ఉంటుంది.

COG LIT HER LET

ప్రతి పదంలోనూ, ప్రతి అచ్చును ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణమే ముందు వచ్చే అక్షరంతోనూ, ప్రతి హల్లును ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణమే తర్వాత వచ్చే అక్షరంతోనూ మార్చబడుతుంది. ఇలా ఏర్పడిన అక్షర సమూహాలలో ఎన్నింటిలో అచ్చు ఏదీ ఉండదు?

Ans
- ✗ A. నాలుగు
- ✓ B. ఒకటి
- ✗ C. మూడు
- ✗ D. రెండు

blackbook

Q.22 ధ్వని తరంగాలు అనుదైర్ఘ్య స్వభావాన్ని కలిగి ఉంటాయని ఉత్తమంగా నిరూపించే ప్రయోగం ఏది?

Ans
✔ A. స్లింకీలో సంపీడనాలు మరియు విరళీకరణలు ఏర్పడినప్పుడు కణాల చలనాన్ని గమనించడం.

✘ B. వివిధ పరికరాలను ఉపయోగించి ధ్వని యొక్క కీచుదనం మరియు తీవ్రతను కొలవడం.

✘ C. దర్పణంపై కాంతిని పరావర్తనం చెందించి, పతన కోణాన్ని కొలవడం.

✘ D. చెరువులోని నీటి అలల ద్వారా శృంగాలు మరియు ద్రోణులను గమనించడం.

Q.23 ఇచ్చిన శ్రేణిలో '?' స్థానంలో ఏది ఉండాలి?

5 18 33 50 69 ?

Ans
✔ A. 90

✘ B. 87

✘ C. 92

✘ D. 85

Q.24 C, D, E, F, G, X మరియు Y లలో ప్రతి ఒక్కరికీ సోమవారంతో మొదలై ఆదివారంతో ముగిసే ఒకే వారంలోని వేర్వేరు రోజుల్లో ఒక ఇంటర్వ్యూ ఉంది. E కి తర్వాత నలుగురికి మాత్రమే ఇంటర్వ్యూ ఉంది. F కి తర్వాత ఒకరికి మాత్రమే ఇంటర్వ్యూ ఉంది. E మరియు G మధ్య ముగ్గురికి మాత్రమే ఇంటర్వ్యూ ఉంది. Y మరియు X మధ్య ఒకరికి మాత్రమే ఇంటర్వ్యూ ఉంది. Y కి తక్షణమే ముందు రోజు D కి ఇంటర్వ్యూ ఉంది. C మరియు Y మధ్య ఎంతమందికి ఇంటర్వ్యూ ఉంది?

Ans
✔ A. ఇద్దరు

✘ B. ఒకరు

✘ C. ముగ్గురు

✘ D. నలుగురు

Q.25 ఏడుగురు వ్యక్తులు, R, S, T, U, V, W మరియు X లు ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో కూర్చున్నారు. R కి ఎడమ వైపున ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చుంటారు. R మరియు U ల మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే కూర్చుంటారు. V కి ఎడమ వైపున మూడవ స్థానంలో W కూర్చుంటారు. V అనువ్యక్తి R కి తక్షన పొరుగువాడు కాదు. S కి కుడి వైపున రెండవ స్థానంలో T కూర్చుంటారు. వరుసకి అత్యంత ఎడమ చివరన ఎవరు కూర్చుంటారు?

Ans
✔ A. X

✘ B.
W

✘ C.
S

✘ D.
V

Q.26 ఒక ప్రయోగం సమయంలో, ఒక భౌతిక శాస్త్రవేత్త ఒక నిర్దిష్ట మెటీరీయల్‌ని తాకినప్పుడు అది 18 Hz వద్ద కంపిస్తుందని గమనించాడు. ఈ కంపనం ఏ రకమైన ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది మరియు మానవ చెవి దీనిని ఎలా అనుభవిస్తుంది?

Ans
✘ A. శ్రవ్య(ఆడిబుల్) ; ఇది స్పష్టంగా వినబడుతుంది

✘ B. అతిధ్వని(అల్ట్రాసోనిక్) ; అది చాలా అస్పష్టంగా వినబడుతుంది

✔ C. పరశ్రావ్య(ఇన్‌ఫ్రాసోనిక్); ఇది మానవులకు వినబడదు

✘ D. శ్రవ్య(ఆడిబుల్) ; అది అనుభూతి చెందబడుతుంది కానీ వినబడదు

Q.27 ఈ ప్రశ్న ఈ క్రింది పదాలపై ఆధారపడి ఉంది.

COG DID LAM JEW

ప్రతి పదంలోని, ప్రతి అచ్చును ఆంగ్ల అక్షరక్రమంలో తక్షణమే దానికి తర్వాత వచ్చే అక్షరంగా మార్చి, ప్రతి హల్లును ఆంగ్ల అక్షర క్రమంలో తక్షణమే దానికి ముందు వచ్చే అక్షరంగా మార్చినచో, అలా ఏర్పడిన అక్షర సమూహాలలో ఎన్నింటిలో అచ్చు ఏదీ ఉండదు?

Ans
- ✗ A. నాలుగు
- ✗ B. ఒకటి
- ✗ C. రెండు
- ✓ D. మూడు

Q.28 ఒక వ్యక్తి 3 సంవత్సరాల పాటు సంవత్సరానికి 10% బారు వడ్డీ రేటుతో ₹56,000 పెట్టుబడి పెడితే, 3 సంవత్సరాల తర్వాత అతను ఎంత మొత్తం పొందుతాడో కనుగొనండి(₹లలో).

Ans
- ✗ A. 70,800
- ✗ B. 71,800
- ✓ C. 72,800
- ✗ D. 73,800

Q.29 ఒక దుస్తులు ₹500 లకు కొని, 10% నష్టానికి అమ్మారు. అయిన అమ్మిన వెల ఎంత?

Ans
- ✗ A. ₹470
- ✗ B. ₹400
- ✗ C. ₹480
- ✓ D. ₹450

Q.30 పినీ పాయింట్ A నుండి మొదలుపెట్టి దక్షిణ దిశగా 11 km డ్రైవ్ చేస్తాడు. ఆ తర్వాత కుడివైపుకు తిరిగి 7 km డ్రైవ్ చేసి, మళ్ళీ కుడివైపుకు తిరిగి 13 km డ్రైవ్ చేసి, ఆ తర్వాత మరోసారి కుడివైపుకు తిరిగి 12 km డ్రైవ్ చేసి, చివరగా మరోసారి కుడివైపుకు తిరిగి 2 km డ్రైవ్ చేసి, పాయింట్ P వద్ద ఆగుతాడు. పాయింట్ A ని మళ్ళీ చేరుకోవడానికి అతను ఎంత దూరం (కనిష్ట దూరం) మరియు ఏ దిశలో వెళ్లాలి? (పేర్కొనకపోతే అన్ని మలుపులు 90 డిగ్రీల మలుపులు మాత్రమే)

Ans
- ✗ A. 6 km పశ్చిమానికి
- ✗ B. 4 km పశ్చిమానికి
- ✓ C. 5 km పశ్చిమానికి
- ✗ D. 7 km పశ్చిమానికి

Q.31 ఒక కారు రేడియేటర్‌లో 47% యాంటీఫ్రీజ్ ద్రావణం ఉండాలి. ఒక మోటారిస్ట్ వద్ద 28% యాంటీఫ్రీజ్ గల 15 లీటర్ల ద్రావణం ఉంది. అయితే, అతను 47% యాంటీఫ్రీజ్ ద్రావణాన్ని తయారు చేయడానికి తన ద్రావణానికి 65% యాంటీఫ్రీజ్ ద్రవాన్ని ఎన్ని లీటర్లు (రెండు దశాంశ స్థానానికి సవరించి) కలపాలి?

Ans
- ✗ A. 18.64
- ✓ B. 15.83
- ✗ C. 17.21
- ✗ D. 20.88

Q.32 1292 m వృత్తాకార మార్గంలో, సుజాత మరియు అంజలి ఒకే స్థానం నుండి, కానీ వ్యతిరేక దిశలలో వరుసగా 3.7 m/s మరియు X m/sec వేగాలతో నడవడం ప్రారంభించారు. వారు 136 సెకన్ల తర్వాత మొదటిసారి కలుసుకుంటే, X విలువను కనుగొనండి.

Ans
- ✗ A. 9.4
- ✓ B. 5.8
- ✗ C. 0.4
- ✗ D. 11.3

blackbook

Q.33 $33^{0.65} = x$, $33^{0.84} = y$ మరియు $x^z = y^5$ అని ఇచ్చినపుడు, z విలువ దేనికి దగ్గరగా ఉంటుంది?

Ans
✗ A. 9.97
✓ B. 6.46
✗ C. 8.95
✗ D. 4.53

Q.34 ఇచ్చిన శ్రేణిలో '?' స్థానంలో ఏది ఉండాలి?

37,44,58,79,107, ?

Ans
✗ A. 143
✓ B. 142
✗ C. 141
✗ D. 144

Q.35 ఒక ప్రశ్న తర్వాత (I) మరియు (II) అను సంఖ్యలతో రెండు ప్రకటనలు ఇవ్వబడ్డాయి. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఇచ్చిన ప్రకటనలలో అందించిన సమాచారం సరిపోతుందో లేదో మీరు నిర్ణయించాలి. రెండు ప్రకటనలను చదివి, సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

ప్రశ్న:
F, B, C, Y మరియు N అనే 5 కర్రలు వేర్వేరు ఎత్తులను కలిగి ఉన్నాయి, ఏ కర్ర అత్యంత పొట్టిగా ఉంటుంది?
ప్రకటనలు:
(I) N అనే కర్ర C కంటే పొడవుగా ఉంది.
(II) Y అనే కర్ర N కంటే పొడవుగా ఉంది. F అనేది ఒక కర్ర కంటే మాత్రమే పొట్టిగా ఉంది.

Ans
✗ A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన I లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన II లోని సమాచారం మాత్రమే సరిపోదు.
✗ B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి సరిపోతుంది (మరియు ప్రకటన I మాత్రమే లేదా ప్రకటన II మాత్రమే కాదు).
✗ C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన IIలోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన Iలోని సమాచారం మాత్రమే సరిపోదు.
✓ D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి కూడా **సరిపోదు**.

Q.36 $a + b + c = 0$ అయితే, అప్పుడు $\frac{a^2}{a^2 - bc} + \frac{b^2}{b^2 - ca} + \frac{c^2}{c^2 - ab}$ విలువను కనుగొనండి.

Ans
✗ A. 6
✓ B. 2
✗ C. 4
✗ D. 0

Q.37 మధ్యస్థ వక్ర విభాజనంలో, సగటు మరియు మధ్యగతం 5:4 నిష్పత్తిలో ఉండి, బాహుళకం విలువ మధ్యగతం కంటే 8 తక్కువ అయితే, బాహుళకం విలువ ఎంత?

Ans
✓ A. 8
✗ B. 10
✗ C. 12
✗ D. 14

Q.38 ఈ క్రింది అక్షర, చిహ్న శ్రేణిని పరిశీలించి, ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. లెక్కింపు ఎడమ నుండి కుడికి మాత్రమే జరుగుతుంది.
(ఎడమ) % M % A I $ G % J * O @ V U $ H # % £ © A & (కుడి)
ప్రతి దానికి ముందు తక్షణమే ఒక అక్షరం మరియు తరువాత తక్షణమే ఒక చిహ్నం ఉన్నటువంటి చిహ్నాలు ఎన్ని ఉన్నాయి?

Ans
✗ A. 2
✗ B. 3
✓ C. 1
✗ D. 0

blackbook

Q.39 క్రింద రెండు సంఖ్యా సమితులు ఇవ్వబడ్డాయి. ప్రతి సంఖ్యల సమితిలో, మొదటి సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో రెండవ సంఖ్య లభిస్తుంది. అదేవిధంగా, రెండవ సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో మూడవ సంఖ్య లభిస్తుంది మరియు మిగిలినవి ఈ విధంగానే ఉంటాయి. ఇచ్చిన ఐచ్చికాలలో ప్రశ్నలోని అదే పరిక్రియల సమితిని అనుసరించునది ఏది?

(గమనిక - పరిక్రియలకై రెండు/మూడు అంకెల సంఖ్యను విడివిడి అంకెలుగా విడగొట్టలేము. ఉదా. 37 తర్వాత 10 వస్తే, దానిని (3 + 7 = 10) అని అంకెలను విడదీసి కూడకూడదు. 37 అనే పూర్తి సంఖ్యపైనే ఏదైనా లెక్క చేయాలి)

18 – 23 – 37 – 58 ; 13 – 18 – 32 – 53

Ans
- ✗ A. 23 – 28 – 42 – 60
- ✗ B. 11 – 16 – 30 – 43
- ✓ C. 21 – 26 – 40 – 61
- ✗ D. 15 – 20 – 32 – 53

Q.40 $(\sin^4\theta - \cos^4\theta + 1)\sec^2\theta - 2\tan^2\theta$ విలువను కనుగొనండి.

Ans
- ✗ A. 2
- ✗ B. 5
- ✗ C. 3
- ✓ D. 0

Q.41 C, D, E, F, X, Y మరియు Z అనే ఏడు పెట్టెలు ఒకదానిపై ఒకటి ఉంచబడతాయి, కానీ అదే క్రమంలో ఉండాల్సిన అవసరం లేదు.
D పైన Z మాత్రమే ఉంచబడుతుంది. D మరియు C మధ్య రెండు పెట్టెలు మాత్రమే ఉంచబడతాయి. Y క్రింద X మాత్రమే ఉంచబడుతుంది. C తక్షణ పైన F ఉంచబడదు.
E మరియు X మధ్య ఎన్ని పెట్టెలు ఉంచబడతాయి?

Ans
- ✓ A. రెండు
- ✗ B. ఒకటి
- ✗ C. మూడు
- ✗ D. నాలుగు

Q.42 A, B, F, G, H మరియు I అనే ఆరు పెట్టెలు ఒకదానిపై ఒకటి ఉంచబడతాయి, కానీ అవి అదే క్రమంలో ఉండాల్సిన అవసరం లేదు. F అనేది దిగువ నుండి రెండవ స్థానంలో ఉంచబడుతుంది. F మరియు I మధ్య రెండు పెట్టెలు మాత్రమే ఉంచబడతాయి. H అనేది Fకి దిగువన ఉన్న ఏదో ఒక స్థానంలో ఉంచబడుతుంది. I మరియు G మధ్య A మాత్రమే ఉంచబడుతుంది. B మరియు H మధ్య ఎన్ని పెట్టెలు ఉంచబడతాయి?

Ans
- ✗ A. మూడు
- ✗ B. రెండు
- ✓ C. నాలుగు
- ✗ D. ఒకటి

Q.43 ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'wind whistles loud' అనేది 'hy gb ec'గా మరియు 'dance with wind' అనేది 'gb ut rn'గా కోడ్ చేయబడుతాయి. ఇచ్చిన భాషలో 'wind' కి గల కోడ్ ఏమిటి?

Ans
- ✗ A. ut
- ✓ B. gb
- ✗ C. hy
- ✗ D. rn

Q.44 ఒకవేళ ₹5,000 మొత్తాన్ని 6% వడ్డీ రేటు చొప్పున, అర్ధ-వార్షిక చక్రవడ్డీ పద్ధతిలో ఒక సంవత్సరం పాటు బ్యాంకులో ఉంచినచో, సంవత్సరం చివరన లభించే మొత్తం ఎంత?

Ans
- ✗ A. ₹5,360.50
- ✗ B. ₹5,300.50
- ✓ C. ₹5,304.50
- ✗ D. ₹5,318.50

blackbook

Q.45 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహాలలో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉండడం ద్వారా ఒక సముదాయాన్ని ఏర్పరుస్తాయి. ఆ సముదాయానికి చెందని అక్షర-సమూహం ఏది?
(గమనిక: భిన్నమైనది అక్షర-సమూహంలో హల్లులు/అచ్చుల సంఖ్య లేదా వాటి స్థానాల ఆధారంగా ఉండదు)

Ans
✗ A. RUX
✗ B. ILO
✓ C. GIM
✗ D. PSV

Q.46 JUMBLED అనే పదంలోని ప్రతి అక్షరం ఆంగ్ల అక్షరమాల క్రమంలో అమర్చబడింది. ఈ విధంగా ఏర్పడిన కొత్త అక్షర సమూహంలో ఎడమ నుండి నాల్గవ అక్షరం మరియు కుడి నుండి మూడవ అక్షరాల మధ్య ఆంగ్ల అక్షరమాల క్రమంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

Ans
✗ A. 0
✓ B. 1
✗ C. 2
✗ D. 4

Q.47 ఈ క్రింది సంఖ్యలలో 11 మరియు 24 ల రెండింటితో భాగించబడేది ఏది?

Ans
✗ A. 16811
✓ B. 17688
✗ C. 19640
✗ D. 19408

Q.48 ఇచ్చిన శ్రేణిలోని '?' స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

61 62 64 68 76 ?

Ans
✗ A. 90
✗ B. 95
✗ C. 94
✓ D. 92

Q.49 'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '−' అయితే, క్రింది సమీకరణంలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

70 C 225 A 5 B 2 D 103 = ?

Ans
✗ A. 55
✗ B. 59
✗ C. 58
✓ D. 57

Q.50 అక్షయ్, బాదల్, క్రిస్, దక్ష్ మరియు ఎలిజబెత్ వేర్వేరు ఎత్తులను కలిగి ఉన్నారు.
దక్ష్ మరియు క్రిస్ మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే ఎత్తు కలిగి ఉన్నారు(ఎత్తెనవారు).
అక్షయ్ అనువ్యక్తి ఎలిజబెత్ కంటే పొడవుగా ఉన్నాడు కానీ బాదల్ కంటే పొట్టిగా ఉన్నాడు. దక్ష్ అనువ్యక్తి క్రిస్ కంటే పొడవైనవాడు.
ఎలిజబెత్ కంటే ఎంత మంది వ్యక్తులు పొడవైనవారు?

Ans
✗ A. ఒకరు
✓ B. ముగ్గురు
✗ C. ఇద్దరు
✗ D. నలుగురు

Blackbook

Q.51 కార్బన్ శ్రుంఖలాన్ని ఏర్పరచగల సామర్థ్యం వలన, ఒకే ప్రమేయ సమూహం వేర్వేరు పొడవుల కార్బన్ శ్రుంఖలాలకు జతచేయబడిన సజాతీయ సమ్మేళనాల శ్రేణి ఏర్పడుతుంది, దీనిని ఇలా పిలుస్తారు:

Ans
- ✔ A. క్యాటీనేషన్
- ✘ B. ప్రతిక్షేపణ
- ✘ C. సంకలనము
- ✘ D. విలుప్త

Q.52 ఒక వృత్తంలో, 80 cm పొడవు గల జ్యా, కేంద్రం నుండి 9 cm దూరంలో ఉంటే, ఆ వృత్తం యొక్క వ్యాసాన్ని కనుగొనండి.

Ans
- ✘ A. 86 cm
- ✔ B. 82 cm
- ✘ C. 88 cm
- ✘ D. 85 cm

Q.53 'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '−' అయితే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

210 A 5 C 38 D 19 B 3 = ?

Ans
- ✔ A. 23
- ✘ B. 25
- ✘ C. 21
- ✘ D. 24

Q.54 ఈ క్రింది అక్షరాల శ్రేణిని చదివి, ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

(ఎడమ) E H K N F D J S V I Z A M O G L W Y Q X U P R B (కుడి)

ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక అచ్చు మరియు తక్షణమే తర్వాత కూడా ఒక అచ్చు ఉండేటువంటి హల్లులు ఎన్ని ఉన్నాయి?

Ans
- ✔ A. రెండు
- ✘ B. ఒకటి
- ✘ C. మూడు
- ✘ D. ఏదీ లేదు

Q.55 643217 అనే సంఖ్యలోని ప్రతి సరి అంకెకు 2ని కలిపి, ప్రతి బేసి అంకె నుండి 1ని తీసివేస్తే, అలా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమవైపు నుండి మొదటి రెండు అంకెల మొత్తం ఎంత అవుతుంది?

Ans
- ✘ A. 12
- ✘ B. 16
- ✔ C. 14
- ✘ D. 18

Q.56 $12\sin y + \cos y = \sqrt{11}\sin y$ అయినచో, tan y విలువను కనుగొనండి.

Ans
- ✘ A. $\frac{-12-\sqrt{11}}{143}$
- ✔ B. $\frac{-12-\sqrt{11}}{133}$
- ✘ C. $\frac{-12-\sqrt{11}}{138}$
- ✘ D. $\frac{-13-\sqrt{11}}{133}$

blackbook

Q.57 ఈ క్రింది వాటిలో జీవ వర్గీకరణలో అత్యంత విస్తృత స్థాయి నుండి అత్యంత నిర్దిష్ట స్థాయి వరకు గల క్రమానుగత అమరికను సరిగ్గా సూచించే వరుసక్రమం ఏది?

Ans
- ✗ A. రాజ్యం, వర్గం, తరగతి, కుటుంబం, క్రమం, ప్రజాతి, జాతి
- ✓ B. రాజ్యం, వర్గం, తరగతి, క్రమం, కుటుంబం, ప్రజాతి, జాతి
- ✗ C. జాతి, ప్రజాతి, కుటుంబం, క్రమం, తరగతి, వర్గం, రాజ్యం
- ✗ D. రాజ్యం, తరగతి, వర్గం, క్రమం, కుటుంబం, ప్రజాతి, జాతి

Q.58 చిన్న ప్రేగులో జీర్ణక్రియ ప్రక్రియకు పైత్యరసం ఏ విధంగా సహాయపడుతుంది?

Ans
- ✓ A. ఇది కొవ్వులను చిన్న చిన్న గోళాలుగా(కణాలుగా) ఎమల్సీకరణ చేస్తుంది(అనగా చిన్న చిన్న కొవ్వు బిందువులుగా విడగొడుతుంది)
- ✗ B. ఇది ప్రోటీన్లను అమైనో ఆమ్లాలుగా జీర్ణం చేస్తుంది
- ✗ C. ఇది జీర్ణ ఎంజైమ్‌లను స్రవిస్తుంది
- ✗ D. ఇది పోషకాలను రక్తనాళాల్లోకి శోషిస్తుంది

Q.59 హైడ్రా శరీరంలో కణ విభజన పదేపదే జరగడం వల్ల ఏర్పడే చిన్న ఉబ్బెత్తు భాగాన్ని ఏమని పిలుస్తారు?

Ans
- ✗ A. శాఖ
- ✓ B. మొగ్గ
- ✗ C. సిద్ధబీజం
- ✗ D. కణుపు

Q.60 ఒక స్థూపం వక్ర ఉపరితల వైశాల్యం మరియు సంపూర్ణ ఉపరితల వైశాల్యం 1:2 నిష్పత్తిలో ఉన్నాయి. క్రమ స్థూప సంపూర్ణతల వైశాల్యం 616 sq. cm అయితే, దాని ఘనపరిమాణం ఎంత? ($\pi = \frac{22}{7}$ ని ఉపయోగించండి)

Ans
- ✓ A. $1078\ cm^3$
- ✗ B. $1120\ cm^3$
- ✗ C. $1190\ cm^3$
- ✗ D. $1088\ cm^3$

Q.61 ఒక క్రికెటర్ తన పది మ్యాచ్‌లలో 30, 42, 28, 35, 50, 44, 31, 39, 40 మరియు 41 పరుగులు చేశాడు. ప్రతి మ్యాచ్‌కు అతని సగటు స్కోరు (పరుగులలో) ఎంత?

Ans
- ✗ A. 40
- ✗ B. 42
- ✓ C. 38
- ✗ D. 36

Q.62 H, I, J, K, L, M, N మరియు O అనే ఎనిమిది మంది స్నేహితులు ఒక వృత్తాకార టేబుల్ చుట్టూ కేంద్రానికి అభిముఖంగా కూర్చున్నారు.

N కి ఎడమవైపు రెండవ స్థానంలో L కూర్చున్నాడు.
L కి ఎడమవైపు మూడవ స్థానంలో O కూర్చున్నాడు.
J కి కుడివైపున మూడవ స్థానంలో K కూర్చున్నాడు.
L మరియు M లకు H తక్షణ పొరుగువాడు.

అయితే, I పరంగా L స్థానం ఏమిటి?

Ans
- ✓ A. ఎడమవైపు మూడవ
- ✗ B. ఎడమవైపు రెండవ
- ✗ C. కుడివైపు నాల్గవ
- ✗ D. కుడివైపు మూడవ

Q.63 చెయిన్ ఐసోమెరిజంలో, ఐసోమర్లు _____లో వ్యత్యాసాన్ని కలిగి ఉంటాయి(వేరుగా ఉంటాయి).

Ans
- ✗ A. కార్బన్ పరమాణువుల సంఖ్య
- ✓ B. కార్బన్ స్కెలెటెన్ యొక్క అమరిక
- ✗ C. క్రియాత్మక సమూహం(ఫంక్షనల్ (గ్రూప్) యొక్క స్థానం
- ✗ D. క్రియాత్మక సమూహం(ఫంక్షనల్ (గ్రూప్) యొక్క రకం

Black book

Q.64 ఈ ప్రశ్నలో, క్రింద ఇవ్వబడిన కోడ్‌లు మరియు తదుపరి షరతుల ఆధారంగా అక్షర కోడ్‌లను ఉపయోగించి ఒక సంఖ్యలు/చిహ్నాల సమూహానికి కోడ్ ఇవ్వబడింది. ఆ షరతులకు అనుగుణంగా ఉండే సరైన కోడ్‌ల కలయికే మీ సమాధానం. ఒకవేళ ఏ షరతులూ వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా సంబంధిత సంఖ్య/చిహ్నం యొక్క కోడ్‌లను నేరుగా అనుసరించాలి.

సంఖ్య/చిహ్నం # 6 + 7 5 9 8 $! 3

కోడ్ P V F Q Y S X W C H

షరతులు –
(i) మొదటి మూలకం ఒక చిహ్నం మరియు చివరి మూలకం ఒక సంఖ్య అయితే, మొదటి మరియు చివరి మూలకాల కోడ్‌లను పరస్పరం మార్చండి.
(ii) రెండవ మరియు మూడవ మూలకాలు బేసి సంఖ్యలు అయితే, మూడవ మూలకాన్ని రెండవ మూలకం యొక్క కోడ్‌గా కోడ్ చేయండి
(iii) నాల్గవ మూలకం ఒక చిహ్నం మరియు ఐదవ మూలకం ఒక సంఖ్య అయితే, రెండు మూలకాలను ©గా కోడ్ చేయండి.

ఈ క్రింది సంఖ్య-చిహ్నాల సమూహానికి కోడ్ ఏమిటి?
6 + 7 5

Ans
✗ A. PYFQY
✗ B. MVFQY
✓ C. YVFQP
✗ D. PVFQY

Q.65 ఈ ప్రశ్నలో, ఒక ప్రశ్న మరియు దానిని అనుసరించి (I), (II) అని సంఖ్యలు ఇవ్వబడిన రెండు ప్రకటనలు ఉంటాయి. ఆ ప్రకటనలలో ఇచ్చిన సమాచారం ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సరిపోతుందో లేదో మీరు నిర్ణయించాలి. రెండు ప్రకటనలను చదివి, సరైన సమాధానాన్ని నిర్ణయించండి.

ప్ర. ఐదుగురు స్నేహితులు – లక్ష్, మైరా, నివాన్, ఓజస్ మరియు ప్రిష – ఒక వృత్తాకార బల్ల చుట్టూ కేంద్రాభిముఖంగా కూర్చుని ఉన్నారు. ఓజస్‌కు తక్షణ కుడివైపున ఎవరు కూర్చుని ఉన్నారు?

I. నివాన్ ఓజస్‌కు తక్షణ ఎడమవైపున కూర్చుని ఉన్నాడు.
II.లక్ష్ నివాన్‌కు తక్షణ ఎడమవైపున కూర్చుని ఉన్నాడు, మరియు మైరా లక్ష్‌కు తక్షణ ఎడమవైపున కూర్చుని ఉంది.

Ans
✓ A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలు కలిపి సరిపోతాయి (కేవలం ప్రకటన I లేదా కేవలం ప్రకటన II మాత్రమే సరిపోవు).
✗ B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన II లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, అయితే ప్రకటన I లోని సమాచారం సరిపోదు.
✗ C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి కేవలం 'ప్రకటన I'లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ 'ప్రకటన II'లోని సమాచారం సరిపోదు.
✗ D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలు కలిపి కూడా సరిపోవు.

Q.66 'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '−' అయితే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది వస్తుంది?
8 B 2 D 14 A 7 C 9 = ? D 3

Ans
✗ A. 28
✗ B. 22
✗ C. 24
✓ D. 26

Q.67 Δ PQRలో, PS అనేది ∠P యొక్క కోణ సమద్విఖండన రేఖ మరియు ఇది QR భుజాన్ని S వద్ద ఖండిస్తుంది. ఒకవేళ PQ = 7.2 cm, QR = 7 cm మరియు QS = 3.6 cm అయినచో, PR విలువను కనుగొనండి.

Ans
✗ A. 3.5 cm
✗ B. 5.7 cm
✓ C. 6.8 cm
✗ D. 4.6 cm

blackbook

Q.68 పెద్ద మందిరాలలో, గోడల నుండి పదేపదే పరావర్తనం చెందుతాయి కనుక ధ్వనులు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉంటాయి. ధ్వనిని శోషించు పదార్థాలను ఉపయోగించి ఈ దీర్ఘకాలిక ప్రభావం తగ్గించబడుతుంది. ఈ దృగ్విషయాన్ని ఏమని పిలుస్తారు?

Ans
- ✗ A. అనునాదం
- ✗ B. శబ్దం
- ✓ C. ప్రతినాదం
- ✗ D. ప్రతిధ్వని

Q.69 ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'FROM' అనేది '6429'గా మరియు 'FOUR' అనేది '9324'గా కోడ్ చేయబడింది. అదే భాషలో 'U' కు గల కోడ్ ఏమిటి?

Ans
- ✓ A. 3
- ✗ B. 6
- ✗ C. 4
- ✗ D. 2

Q.70 $48.3 - [7 + \frac{1}{7 + \frac{1}{7}}] - [3 + \frac{1}{3 + \frac{1}{3}}]$ యొక్క విలువను కనుగొనండి.

Ans
- ✗ A. 38.30
- ✗ B. 46.18
- ✗ C. 31.75
- ✓ D. 37.86

Q.71 ఒక నిర్దిష్ట తర్కం ప్రకారం 17 అనేది 36 తో సంబంధం కలిగి ఉన్న విధంగానే, 22 అనేది 46 తో సంబంధం కలిగి ఉంది. అదే తర్కాన్ని అనుసరిస్తే, 25 అనేది కింది వాటిలో దేనితో సంబంధం కలిగి ఉంటుంది?

(గమనిక: సంఖ్యలను విడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై మాత్రమే పరిక్రియలను నిర్వహించాలి. ఉదా: 13కి కలపడం/13 నుంచి తీసివేయడం/13తో గుణించడం వంటి పరిక్రియలను 13పై చేయవచ్చు, కానీ 13 ని 1 మరియు 3 గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై ప్రరిక్రియలను నిర్వహించడం అనుమతించబడదు.)

Ans
- ✗ A. 45
- ✗ B. 48
- ✓ C. 52
- ✗ D. 56

Q.72 ఇవ్వబడిన శ్రేణిని తార్కికంగా పూర్తి చేయడానికి క్రింది అక్షర-సంఖ్యల సమూహాలలో ఏది ప్రశ్న గుర్తు (?) ని భర్తీ చేస్తుంది?
YXA 65 DCF 75 IHK 85 NMP 95 ?

Ans
- ✗ A. SUX 104
- ✓ B. SRU 105
- ✗ C. SST 105
- ✗ D. SQT 104

Q.73 25, 40 మరియు 60 ల చతుర్థానుపాతాన్ని కనుగొనండి.

Ans
- ✗ A. 84
- ✓ B. 96
- ✗ C. 98
- ✗ D. 86

Black book

Q.74 **OARFISH అనే పదంలోని ప్రతి అక్షరాన్ని ఆంగ్ల అక్షర క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని అక్షరాల స్థానం(లు) మారకుండా ఉంటాయి?**

Ans
- ✗ A. మూడు
- ✗ B. రెండు
- ✓ C. సున్నా
- ✗ D. ఒకటి

Q.75 **'READING' అనే పదంలోని ప్రతి అక్షరాన్ని ఆంగ్ల అక్షర క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని అక్షరాల స్థానం(లు) మారకుండా అలాగే ఉంటాయి?**

Ans
- ✗ A. మూడు
- ✗ B. సున్నా
- ✗ C. ఒకటి
- ✓ D. రెండు

"

Blackbook